విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



బైకులు ఢీ- ఇద్దరు మృతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ముంబై జాతీయ రహదారిపై రెండు బైకులు ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన కాగులపాడు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. బుచ్చిరెడ్డిపాలెం నుండి నెల్లూరు వైపు వెళ్తున్న బైక్, కాగులపాడు వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న మరో బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నెల్లూరు వైపు వెళ్తున్న బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలు అయ్యాయి. సంఘటన జరిగిన వెంటనే ప్రమాదం కి కారణమైన బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు పరారైనట్టు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన ఇద్దరు వ్యక్తుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతి చెందిన వారి పూర్తి వివరాలు తెలియాల్సి వుందని పోలీసులు తెలిపారు.

వాకర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు బిట్రగుంట రైల్వేక్రీడా మైదానంలో ఆదివారంవాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శశికుమార్ ప్రముఖ వైద్యులు కొర్రచంద్రశేఖర్ డాక్టర్ ఆనంద్ సాగర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించచారు. ఈ సమ్మేళనంలో పాల్గొన్న సీనియర్ వాకర్స్ ఏకేసుందరరాజు కుందుర్తి శ్రీనివాసులు, సత్యనారాయణ ఆచార్యులు , చప్పిడిరవి తదితరులు పాల్గొని రాబోవు కాలంలో వాకర్ సభ్యత్వాన్ని మరింత పెంచడంతో పాటు పలుసేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఈనెల8వతేదీ వేసవి ఫుట్బాల్ శిక్షణా కార్యక్రమం ముగుస్తుండడంతో పలువురు అతిథులను ఆహ్వానించడంతో పాటు క్రీడాకారులకు దుస్తులు బూట్లువంటి క్రీడా సామగ్రిని అందజేస్తామని వారు తెలిపారు.

క్రికెట్ పోటీలలో జమ్మలపాలెం టీం గెలుపు

విశాలాంధ్ర -జలదంకి: మండల స్థాయి క్రికెట్ పోటీలలో జమ్మలపాలెం టీం విజేతగా నిలిచింది. మే 24వ తేదీ నుంచి జూన్ 4వ తేదీ వరకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జమ్మలపాలెం యూత్ క్రికెట్ పోటీలను నిర్వహించారు. 26 టీం లు హెూరాహెూరీగా పోరాడాయి. చామదల, జమ్మలపాలెం టీం లు ఫైనల్ కు చేరుకోగా జమ్మలపాలెం టీం విజేతగా నిలిచింది. మొదటి బహుమతిగా 21,116 , బహుమతిగా 11,116లు ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ అందజేశారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని, చదివిన చదువులకు ఉద్యోగాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. మీలో ఒకరిగా చూడాలంటూ కాకర్ల సురేష్ అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ సాయికుమార్, తలపనేని మధుసూదన్, కొల్లా రాధా కృష్ణ, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ బ్రహ్మారెడ్డి, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, మద్దూరి శ్రీనివాసులురెడ్డి, కంచి కృష్ణారెడ్డి, చెంచు నాయుడు, గంట అశోక్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నెల్లూరు: అల్లూరు మండల కేంద్రమైన అల్లూరులోని వైయస్సార్ కాంప్లెక్స్ వద్ద కావాలి నియోజక వర్గ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కన్వీనర్ దండ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులందరూ కలిసి కేక్ కట్ చేశారు. చలివేంద్రం కూడా ప్రారంభించి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఇలాంటి వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలం సాయి పూటు శ్రీకాంత్ రెడ్డి, మేడ కృష్ణారెడ్డి, భాస్కర్, మాధవ, ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.

నిరుపేదలకు ట్రై సైకిళ్లు తోపుడు బళ్లు పంపిణీ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కందుకూ రు నియోజకవర్గం లోని పలువురు చిరువ్యా పారులు, విభిన్న ప్రతిభావంతులకు కందుకూ రు నియోజకవర్గ టీడీపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు చేయూత అందిం చారు. మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట గ్రామా నికి చెందిన బక్కమంతల చినకొండయ్య, లింగ సముద్రం గ్రామానికి చెందిన అడపా హను మంతరావు లకు ట్రైసైకిళ్లు అందించారు. పట్టణంలోని 20 వ వార్డుకు చెందిన కుంచాల శివయ్య, యల్లంపల్లి కృష్ణ, 27వ వార్డుకు చెందిన తన్నీరు పోతమ్మ, గుడ్లూరు మండలం మోచర్ల గ్రామానికి చెందిన ఎద్దుల చినవెంకమ్మ లకు తోపుడుబండ్లు అంద జేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షులు వడ్డెళ్ళ రవిచంద్ర, పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దసాని కృష్ణ, ఐటిడిపి కోఆర్డినేటర్ షేక్ మున్నా, 27వ వార్డు అధ్యక్షుడు పాకల మల్లికార్జున నాయకులు తన్నీరు సుధాకర్, 32 వ వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, పాల్గొన్నారు

పర్యావరణాన్ని కాపాడుదాం..

విశాలాంధ్ర-ముత్తుకూరు: పర్యావరణాన్ని కాపాడా ల్సిన బాధ్యత

ప్రతి ఒక్కరి పైన ఉందని ఈపూరు పం చాయతీ సర్పంచ్ అనంత రాజు సాయి శశిధర్ తెలిపారు. ఈ నెల 5వ తేదీ అంత ర్జాతీయ కాలుష్య ని యం త్రణ దినోత్సవం సందర్భంగా ఆదివారం కార్గిల్ ఆయిల్ కంపెనీ అధికారులు, సిబ్బంది ఈపూరు పంచాయతీలో వీధి వీధికి తిరిగి ప్లాస్టిక్ లేకుండా చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా దుతూ ఫ్యాక్టరీల యాజమాన్యాలు చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భవిష్యత్తు తరాలకు మరింత ప్రమాదం చేకూరి అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికే వాయు కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని, ఫ్యాక్టరీల యాజమాన్యాలు కాలుష్యాన్ని నివారించేందుకు మరిన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు అనంతరాజు వేణుగోపా లరావు, నెత్రం బాక నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ జనార్ధన్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గ్రామంలో ఉన్న వృథాగా పడి ఉన్న ప్లాస్టిక్‌ను గోనెసంచల్లో నింపుకొని ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించారు.

పెంచలకోనలో శ్రీ వారికి జేష్ఠాభిషేకం

విశాలాంధ్ర- రాపూరు: రాపూ రు మండలం లో ని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన క్షేత్రం లో వెలసిన పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి కి జేష్ఠ పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి జేష్ఠాభిషేకం 81 కలశాలతో అభిషేకం, హోమాలు ప్రధాన అర్చకులు, వేద పండితుల, అర్చకుల వేదమంత్రాలతో అంత్యత వైభవంగా నిర్వహించారు.

ఘనంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగరంలోని డాక్టర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం సంగీతం పాఠశాలలో ఈరోజు గాన గంధర్వ డాక్టర్ ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం 77 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రిన్సిపల్ జ్యోతిర్మయి బాలు చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో బాలు యుగం స్వర్ణయుగమని ఆయన పాడిన పాట ప్రతిదీ ఆణి ముత్యమేనని దాదాపు అన్ని భాషల్లో కలిపి 45 వేలపాటలు పాడారని పాటలు పాడి పద్మశ్రీ, పద్మభూషణ్ , పద్మ విభూషణ్ వచ్చి అత్యున్న త పురస్కారాలు పొంది న బాలు శ్రోతల మనుషుల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారని కీర్తించారు.ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు సాయిబాబా , పినాకపాణి, మల్లి కార్జున, తిరుపతమ్మ వైష్ణవి సిబ్బంది పాల్గొ న్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం

విశాలాంధ్ర- మనుబోలు:మనుబోలు మండలం కుడితపల్లి లో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఇటీవల ముగిసిన విషయం అందరికీ తెలిసిందే ,కాకాని రమణారెడ్డి జ్ఞాపకార్థం నిర్వ హించిన క్రికెట్ టోర్నమెంట్ లో కొ మ్మలపూడి క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది, ఆతిథ్య కొమ్మలపూడి కోటిపల్లి జట్టు రన్నర్ గా నిలిచింది. ఈ క్రమంలో మండల వైసీపీ నాయకులు చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి ,మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి, మనుబోలు ఉప సర్పంచ్ కడివేట్ చంద్రశేఖర్ రెడ్డి, అన్నమాల ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ జూనియర్ రమేష్ విజేతలకు రూ.15000 బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి క్రీడాకారుడు చాటాలని అన్నారు. యువత సమాజంలో యువత కీలకమని వారి పాత్రను చురుగ్గా పోషిస్తే అన్ని రంగాల్లో విజయాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. జట్ల కొండూరు ఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ ఆధ్వర్యంలో జరిగిన మొదటి బహుమతి ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ అది నేత నారపరెడ్డి కిరణ్ రెడ్డి అందించడం, ఆర్గనైజర్లు మురళి, గోపి ,రమేష్ తదితర క్రీడాకారులు పా ల్గొన్నారు.

దేశం నుంచి బిజేపీని తరిమికొట్టాలి : సిపిఎం

విశాలాంధ్ర -ఉదయగిరి: దేశం నుంచి బిజేపీని తరిమికొట్టాలని జిల్లా సిపిఎం ప్రధాన కార్యదర్శి మూలం రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో సిపిఎం కార్యకర్తల సమావేశం ముగింపు రోజున ఆయన మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారం లోకి వచ్చిన నాటి నుంచి దేశ ప్రజల కష్టాలు మరింత పెరిగాయని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం కుల మతాలను రెచ్చగొట్టడం బడుగు బలహీన పేద మైనార్టీ వర్గాలపై దౌర్జన్యకాండకు దిగడం తప్ప దేశానికి చేసింది ఏమీ లేదన్నారు. పోరాడి సాధించిన కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కి యాజమాన్లకు అనుకూలంగా కొత్త చట్టాలను చేయడం విడ్డూరంగా ఉందన్నారు . కేంద్ర ప్రభుత్వం తీరును ప్రశ్నించే వారిని గొంతు నొక్కడం మరోవైపు అధిక ధరలతో పేదవాడి నడ్డి విరిచిందన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చర్యలను సమర్థిస్తున్న రాష్ట్ర అధికార ప్రతిపక్షాలను తూర్పారపట్టారు. జిల్లాలో వెనకబడ్డ మెట్ట ప్రాంతాల అభివృద్ధి కోసం భవిష్యత్తులో పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కే అజయ్ కుమార్ , మండల నాయకులు ఫరిద్దీన్ భాష, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, కె తిరుపతయ్య , రమణయ్య, తిరుమలయ్య, కాకు వెంకటయ్య, ఎంపీటీసీ కాకు విజయ, మహిళా ఐద్వా నాయకురాలు కామాక్షమ్మ, స్వరాజ్ బాబు పాల్గొన్నారు.

నాగవరపమ్మకు మహా కుంభాభిషేకం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగో లు మండలం కొత్తూరు గ్రామ పొలిమేర్లలో వేంచేసిన గ్రామ దేవత శ్రీనాగవరపమ్మ (రేణుక ఎల్లమ్మ) కి ఆదివారం17వ వార్షిక మహా కుంభాభిషేకం విశేష పూజ లు నిర్వహించారు. జేష్ఠ మాసం శుక్లపక్షం పౌర్ణమి దినా న్ని పురస్కరించుకొని గోపూజతో మొదలైన కార్యక్రమాలు అమ్మవారికి పుట్ట బంగారం అంకురార్పణ కలశప్రతిష్ట మహానైవేద్యం అన్న సంత ర్పణలు నిర్వహించారు. సాయంత్రం పొంగళ్ళు భజన కార్యక్రమాలతో పాటు రాత్రి అమృత చంద్రదర్శనం కార్యక్రమాలను వేద పండితుడు వరాహచలం సాయి రామాచార్యులు శాస్త్రోక్తంగా జరి పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీక రించారు.

చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరిలో బొల్లినేని క్యాంపు కార్యాలయం, టిడిపి కార్యా లయంలో ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు సూచనల మేరకు ఆదివారం ఏరువాక పౌర్ణమి అయి నందున తెలుగు రైతు సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మండల టీడీపీ అధ్యక్షులు బిజ్జం క్రిష్టా రెడ్డి, టీడీపీ నాయకులు సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడు లో ప్రకటించిన మహిళలకు సంబంధించిన ఆడబిడ్డ నిధి, రైతులకు ఇరువై వేల రూపాయలు, నిరుద్యోగ యువత మూడు వేలు, ఇంటింటికి కుళాయి ద్వారా వాటర్ ప్రతి కుటుంబానికి ఎంతో మేలు చేస్తాయిని తెలిపారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం లో పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు. అమ్మిన ధాన్యానికి నెలలు గడుస్తున్న డబ్బులు రావటం లేదని నాలుగు రోజుల క్రితం బటన్ నొక్కిన రైతు భరోసా సగం మంది రైతులకి డబ్బులు పడలేదని ఈ ప్రభుత్వం రైతులని నట్టేట ముంచిందని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు కార్య నిర్వహణ కార్యదర్శి బి. రామారావు, క్లస్టర్ ఇంచార్జ్ లు చీమల తాతయ్య, చంద్రమౌళి, ఊసా మాల్యాది, నరేంద్ర, వెంగప నాయుడు, వరప్రసాద్, బాబు, వేణు, స్వర్ణ కొండయ్య , కొండలరావు, కొండాపురం టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సీఐ ను సత్కరించిన మాల్యాద్రి గౌడ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరిలో ని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ లో నూతనంగా సీఐ గా బాధ్యతలు స్వీకరించిన యండి ఫిరోజ్ ను ఉదయగిరి నియోజకవర్గ జై గౌడా ఉద్యమం అధ్యక్షులు పంది మాల్యాద్రి గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమం లో పొన్నం చిన్నా, గౌడ్ మిత్రులు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా మేజిస్ట్రేట్ మరియు కలెక్టర్ ఎం హరి నారాయణ్ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదివారం సాయంత్రం శ్రీవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భం గా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నా యుడు దేవస్థాన కార్య నిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వ ర్లు అతిథులను స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు దాతలకు వేదా శీర్వచనం అందజేశారు. అనంతరం అతిథులను శ్రీవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు.

కమీషన్లకు కక్కుర్తి పడి ప్రత్యేక హోదా తాకట్టు పెట్టిన చంద్రబాబు

- చంద్రబాబుకు 4 లక్షల కోట్లు ఆస్తులు ఎలా వచ్చాయి?
- ప్రజల మనస్సులు దోచుకున్న జగన్
- ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ప్రత్యేక హెూదా కోసం చంద్రబాబు నాయుడు పోరాటం చేయకుండా కమీషన్లకు కక్కుర్తి పడి ప్రత్యేక ప్యాకేజీకి అమ్ముడు పోయారని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. ఆదివారం ఆయన బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలో 8వ వార్డు, 9వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మీడియాతో ప్రసన్న మాట్లాడుతూ ఎవ్వరూ చేయని విధంగా ప్రతి ఎమ్మెల్యేను ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేలా గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్రమం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల వద్దకు వెళ్లి నేరుగా వారి సమస్యలు పరిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వెళ్లిన ప్రతి చోట ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఇప్పటివరకు 63 సచివాలయాలు తిరగడం జరిగిందన్నారు. 73,723 గడపలు తిరగడం జరిగిందన్నారు. ఆగస్టులోగా గడపగడపకు వెళ్ళి పూర్తిచేశాలా ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రతి గడపలో కూడా ముఖ్యమంత్రి అందించిన నవరత్నాలు అంది ఉన్నాయని అన్నారు . కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మూడున్నర సంవత్సర కాలంలో రెండు లక్షల కోట్ల రూపాయల రూపాయిగా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ కు ప్రజల ఆశీర్వచనాలు ఉన్నాయని ఇప్పుడు దాకా చేసిన సంక్షేమం నవరత్నాలే తమ ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని తెలిపారు.

చంద్రబాబు అబద్దాలకోరు

చంద్రబాబు పచ్చి అబద్దాలకోరని ఎమ్మెల్యే ప్రసన్న అన్నారు . కొద్దిరోజుల క్రితం రాజమహేంద్రవరంలో మూడు రోజులు పాటు చంద్రబాబు అధ్యక్షతన మహానాడు జరిగిందన్నారు. తమ ప్రభుత్వ పథకాలను కాపీ కొట్టి లేనిపోని అబద్ధపు హామీలు ఇస్తానంటూ ప్రజలను నమ్మించే అబద్ధపు హామీలను మేనిఫెస్టోగా ప్రకటించారన్నారు. మహానాడు వేదికగా ఎన్ని అబద్ధాలు చెప్పాలో అన్ని అబద్ధాలు చెప్పాడన్నారు. గతంలో 600 వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి వాటిని మరిచాడన్నారు. రైతుల పొదుపు మహిళల రుణమాఫీ అని చెప్పి మాట తప్పలేదు అని ప్రశ్నించారు.

ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి , నగర కన్వీనర్ టంగుటూరు మల్లారెడ్డి , మండల కన్వీనర్ చెర్లో సతీష్ రెడ్డి, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ అల్లహ్ బక్షు, జొన్న న్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడు, కౌన్సిలర్ ఎరాట బల్లి శివ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ రహమత్ భాష కౌన్సిలర్ షకీలా బేగం, నగర కోఆప్షన్ సభ్యురాలు షేక్ ఇర్షాద్ బేగం, కౌన్సిలర్ మల్లారెడ్డి, కౌన్సిలర్ సత్యం, పఠాన్ మహబూబ్ బాషా ఇన్నమూరి నరసింహులు, కౌన్సిలర్ యానాద్ రెడ్డి, తమ్మిరెడ్డి. మల్లిరెడ్డి,ఈ ఓ ఆర్ డి, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మకి పొంగళ్లు

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం గంగపాలెం గ్రామంలో గంగమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్ర మాన్ని గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ఉదయం గంగమ్మ తల్లికి వివిధ రకాల పూజా కార్యక్రమాలు,అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహిళలు పొంగళ్ళు పొంగించి అమ్మవారికి సమర్పించారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, వారి బంధుమిత్రులు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన జగన్

టిడిపి నేత ఇంటూరి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: టిడిపి ప్రభుత్వ హయాంలో వ్యవసా యాన్ని పండుగలాగా చేస్తే, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారని టిడి పి నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత ప్రభుత్వ హయాంలో రుణమాఫీ, అన్నదాత సుఖీభవ పథకాల కోసం రు 21 వేల కోట్లు, వ్యవసాయ రంగానికి సుమారు రు 70 వేల కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రైతులకు 24 వేల ట్రాక్టర్లు అందించడంతోపాటు, సబ్సిడీపై స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలు అందజేశారని అన్నారు. 70 శాతం పోలవరం ప్రాజెక్టు పనులను టిడిపి పూర్తి చేస్తే, జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఒక్క అంగుళం కూడా ముందుకు కదలలేదని నాగేశ్వరరావు విమర్శించారు. తక్కువ సమయంలో పట్టిసీమ ఎత్తి పోతల పథకాన్ని పూర్తి చేసిన ఘనత చంద్రబాబు నాయుడు కి దక్కు తుందని, గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం కూడా పూర్తి చేసి రికార్డు సృష్టించారని తెలిపారు. ప్రతి రైతు కుటుంబానికి రైతు భరోసా కింద రు 13,500 లు ఇస్తానని ఎన్నికలకు ముందు ఊదరగొట్టిన జగన్, కేవలం ఏడా దికి రు 7,500 లు మాత్రమే ఇస్తూ రైతులను నిలువునా మోసం చేశారన్నారు. నెల్లూరులో పార్టీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి పై దాడిని నాగేశ్వరరావు ఖండించారు. ఇలాంటి సైకో చర్యలకు టిడిపి నేతలు భయపడరని అన్నారు. నియోజకవర్గ రైతులకు ఆయన ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. పోకూరు చెరువులో అనుమతికి మించి మట్టిని తవ్వుతు న్నారని, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం అన్నారు. అకస్మాత్తుగా వీచే గాలుల వల్ల మామిడి రైతుకు నష్టం జరిగితే, గత ప్రభుత్వ హయాంలో రైతులకు నష్టపరిహారం అందించే వారని, ఈ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవ దంలేదని గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు విమర్శించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పొగాకు బ్యారన్లకు ఎలాంటి వసతులు కల్పించక పోయినా, మున్సిపాలిటీ పన్నులు భారీగా విధిస్తున్నారని, వెంటనే వాటిని రద్దు చేయాలని కందుకూ రు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల్ రావు, విశ్వనాధపురం సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ల రవిచంద్ర పాల్గొన్నారు.

టిడిపి నాయకునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని గంగులీ చెరువుపల్లి గ్రామం లో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత సురేష్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురి స్వగృహాలకు స్వయంగా వెళ్లి పరా మర్శిం చి ఆర్థిక సాయం చేశారు . టిడిపి మాజీ మండల అధ్యక్షులు అనంత రాజు శ్రీనివాస రాజుకు 20 వేలు ఆర్థిక సాయం చేశారు. గ్రామానికి చెందిన అంగ వైకల్యంతో బాధపడుతున్న అనంతరాజు పవన్ తేజ కప్ప వెంకటరామరాజు లక్ష్మీదేవి లను పరామర్శించి ఒక్కొక్కరికి ఐదువేల వంతన ఆర్థిక సాయం చేశారు. గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతిభ కనబరిచిన ఓంకారం మౌనికకు భవిష్యత్తు చదువు కోసం ఐదు వేలు ఆర్థిక సాయం అందజేశారు . గ్రామంలో సంజీవని ఆరోగ్య రథం ద్వారా ద్వారా నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాకర్ల వెంకటే శ్వర్లు, అనంతరాజు శ్రీనివాసరాజు, కప్ప పెంచలరాజు , వెంకటరామరాజు, నరసిం హ రాజు, శేఖర్ బిల్లు, పాటి , పెంచలయ్య యాదవ్ పాల్గొన్నారు.

జాతర సందర్భంగా చివరి రోజు పొంగళ్లు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీ లోని రామి రెడ్డి పల్లి గ్రామం లో యాదవ్ రాజుల కులు దైవ మైన గంగ మ్మ తల్లి కొలుపు(జాతర) అ త్యంత వైభవంగా నిర్వహించారు. గత రెండురోజుల నుంచి జరుగుతున్న గంగమ్మ తల్లి కొలుపు లో అమ్మవారికి పూ జలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజైన ఆది వారం అమ్మవారికి గ్రామమం తా పొంగళ్ళు నిర్వహించి అ మ్మ వారి అనుగ్రహం తమ పై వుండాలని గ్రామస్తులు మొక్క లు తీర్చాలని,పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పిం చి, వారి బంధువులు, స్నెహితు లు,అభిమానులతో అమ్మవారి ప్రసాదంతో భోజన కార్యక్రమాలు నిర్వహించి అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఆయుష్మాన్ భారత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ అడహక్ ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏపీ యన్‌జీఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ ఆయుష్మాన్ భారత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ అడహక్ ఎన్నికలు నెల్లూరు దర్గామిట్టలోని యన్ జీఓ భవనంలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ఏపీ యన్‌జీఓస్ అసోసియేషన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నంది మండలం ఆంజనేయ వర్మ, అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా ఏపీ యన్‌జీఓస్ అసోసియేషన్ నెల్లూరు నగర అధ్యక్షులు చిలకా రామకృష్ణారెడ్డి, అబ్జర్వర్‌గా ఏపీయన్‌జీఓస్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ వ్యవహరించారు. ఆదివారం జరిగిన అడహక్ బాడీని సభ్యులు అందరూ ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి యన్. ఆంజనేయ వర్మ తెలిపారు. జిల్లా చైర్మన్‌గా యస్. రెబైకాకో చైర్మన్‌లుగా టి.సుమాంజలి, యం.జ్యోతి, కె మౌనిక జిల్లా కన్వీనర్‌గా జి.చంద్ర మౌళీ, కో కన్వీనర్లుగా యస్‌డీ అస్మతున్నీసా, హైజాక్తేజ సాయి కుమార్, జిల్లా కోశాధికారి గాటి తిరుమలయ్యను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. నూతనంగా ఎన్నికైన అడహక్ చైర్మన్ మాట్లాడుతూ యన్ హెచ్‌ఎం కింద వున్న సుమారు అన్ని క్యాడర్లకు జీతాలు పెంచారని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అయిన తమకు మాత్రం జీతాల పెంపు జరగలేదని, ఇన్సెంటివ్ ఆపుదల చేశారని వెంటనే జిల్లా అధికారులు తమకు ఇన్సెంటివ్ ఇప్పించాలని కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మాదిరిగానే తమను కూడా రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం అనంతరం కార్యక్రమంకు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, కార్యదర్శి నాయుడు వెంకటస్వామి, ఉపాధ్యక్షులు ఈ కరుణమ్మ, యన్. మధు, సంయుక్త కార్యదర్శి ఈ. విజయకుమార్, ఆయుష్మాన్ భారత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాను మహేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జె.రేఖ, నెల్లూరు నగర సంయుక్త కార్యదర్శి షేక్ షంషుద్దీన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అబ్దుల్ అజీజ్‌తో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి భేటీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరుజిల్లా భవిష్యత్తు రాజకీయాలకు అద్దం పట్టేలా ఆదివారం అత్యంత కీలకమైన భేటీ జరిగింది. టిడిపిలో ఇటీవల చేరిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు నగరంలోని హరినాధపురం లో టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌తో ఆదివారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఆయనకు పుష్పగుచ్ఛం అంద జేశారు. ఇటీవల ఆయన అనా రోగ్యం నేపథ్యంలో చికిత్స పొంది నివాసంలో విశ్రాంతి తీసుకుంటూ ఉండటంతో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇద్దరు నేతలు సుమారు అర్ధగంటసేపు పలు అంశాలపై పిచ్చా పాటీగా మాట్లాడుకున్నారు.

రెండు నిండు ప్రాణాలు బలి అయినా ప్రమాద సూచికలు పెట్టకపోవడం దారుణం: జనసేన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రెండు నిండు ప్రాణాలు బలి అయ్యి 4రోజులు గడుస్తున్నా సిటీ ఎమ్మెల్యే కానీ పని చేస్తున్న కాంట్రాక్టర్లు రివాల్టు వాల్ కై తవ్విన ప్రదేశంలో ప్రమాద సూచికలు పెట్టకపోవడం దారుణమని జనసేన నాయకులు పేర్కొన్నారు. తహశీల్దారు రెండు కుటుం బాలకు తలా 5 లక్షల రూపాయలు చెక్‌ను గవర్నమెంట్ తరఫున ఇవ్వటానికి వారి ఇళ్ల వద్దకు వచ్చి నప్పుడు కూడా వాటి గురించి పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించలేక పోయారన్నారు. దాదాపు 30 అడుగులు లోతు గల ఈ గుంటలో పడితే ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడిందని తెలిసినా నిర్లక్ష్యం ధోరణి తో వ్యవహరిస్తున్నారన్నారు. జనసేన తరఫున జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, దాదాపు 150 కుటుం బాలు పైన నివసిస్తున్న ప్రాంతానికి దగ్గరగా ఉన్న ప్రమాద స్థలంలో ఇంకా హెచ్చరికలతో కూడిన భారీకేడ్స్ గాని, అడ్డు కానీ పెట్టకపోవడం దారుణమన్నారు.

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి పై దాడి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరు బీవీనగర్ సమీపంలోని కిలారి వెంకటస్వామి నాయుడు నివాసం వద్ద ఉన్న వెంకట రమణారెడ్డి పై 8 మంది దుండగుల కర్రలు, మారణాయుధాలతో దాడి చేస్తుండగా టిడిపి నేతలు సికిందర్ రెడ్డి, కిలారి వెంకటస్వామి నాయుడు తదితరులు అడ్డుకున్నారు. అపార్ట్మెంట్ వాసులతో పాటు చుట్టు పక్కల ప్రజలు కేకలు వేయడంతో రెండు వాహ నాలను ఎనిమిది మంది దుండగులు అక్కడే వదిలి పారిపోయారు. కిలారి వెంకట స్వామి నాయుడు అపార్టుమెంట్ దగ్గర నుంచి ఆనం వెంకటరమణారెడ్డి పై దుండగులు దాడి చేస్తుండగా సికిందర్ రెడ్డి అడ్డు వెళ్లడంతో రోడ్డుపై పడిపోయిన సికిందర్ రెడ్డికి గాయాలు అయ్యాయి. టిడిపి నేతలు గుర్తు తెలియని వ్యక్తుల మధ్య తోపులాటలు ఆనం వెంకటరమణారెడ్డి పై దాడి యత్నాన్ని టిడిపి నాయకులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆనం వెంకటరమణారెడ్డిపై దాడికి ప్రయత్నించారనే సమాచారం తెలియడంతో హుటా హుటిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు సంఘటనా స్థలం చేరు కున్నారు. వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులు బరితెగిస్తున్నారని నెల్లూరు జిల్లాలో పట్టపగలు దాడులు చేసే కొత్త సంస్కృతికి తెరలేపారని దమ్ము ధైర్యం ఉంటే ఎదురుగా వచ్చి తేల్చు కోవాలని దాడి జరిగిన సమాచారం పోలీసులకు తెలిపితే ఇద్దరు కానిస్టేబుళ్లని పంపి చేతులు దులుపుకున్నారని ఇది మంచి పద్ధతి కాదని మీరు గొడవలు పెట్టుకోవాలనుకుంటే సమయం చెబితే తాము సిద్ధంగా ఉంటామని దాడికి ప్రతి దాడులు తప్పు అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. టిడిపి నాయకులు ఆనం వెంకటరమణారెడ్డి, సికిందర్ రెడ్డి పై జరిగిన దాడిని మాజీ మంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. నెల్లూరు నగరంలో టిడిపి నాయకులపై దాడి జరిగిందని తెలుసుకొని ఆనం వెంకటరమణ రెడ్డి ని, సికిందర్ రెడ్డిని అపోలో హాస్పిటల్ లో మాజీ మంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామ నారాయణరెడ్డి పరామర్శించారు. నెల్లూరు జిల్లాలో ప్రతిపక్ష నాయకులు పై ఇటీవల కాలంలో జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులు సరికాదని మీడియా సమావేశంలో తెలిపారు. టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డిపై దాడి దుర్మార్గమని, పట్టపగలు ప్రతి పక్షనేతలపై దాడులు వైసీపీ పాలనకు నిదర్శనం అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, టీడీపీ నేతలు ఆనం వెంకట రమణారెడ్డి, సికిందర్ రెడ్డిలపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసీపీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతున్నారన్న కక్షతోనే దాడికి పాల్పడ్డారని, వైసీపీ పాలనలో రాష్ట్రంలో వైసీపీ రౌడీ మూకలు రెచ్చిపోతున్నారన్నారు. పట్టపగలే ప్రతిపక్ష నాయకులపై దాడులకు పాల్పడడం సిగ్గుచేటని, టీడీపీ నేతలపై ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల పక్షాన నిలబడతామన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడుతామని, ఆనం పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు.

తెలుగు యువత పట్టణ కమిటీని ప్రకటించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : స్థానిక టిడిపి కార్యాలయంలో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం కావలి పట్టణ టిడిపి తెలుగు యువత అధ్యక్షులుగా కావేటి శివకుమార్ ను నియమించి వారి కమిటీని ప్రకటిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, పాల్గొన్నారు. కావలి పట్టణ పార్టీ తెలుగు యువత ఉపాధ్యక్షులుగా కొమరగిరి లోకేష్, మందా ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పెయ్యల శ్రీకాంత్, కార్యనిర్వాహక కార్యదర్శులు గుడిపల్లి లోకేష్, పిలిమిట్ల వెంకటనారాయణ, పటాన్ అమీర్ ఖాన్, కార్యదర్శులుగా కుంచాల ప్రేమ్ కుమార్, కట్ట కళ్యాణ్, ఆంద్రపాటి మణికిరణ్ లను ప్రకటించారు. టిడిపి గెలుపే ధ్యేయంగా కావలి పట్టణ తెలుగు యువత కమిటీ ఎల్లప్పుడూ పనిచేస్తుందని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని ఈ సందర్భంగా సుబ్బానాయుడు కి వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ పార్టీకి యువత వెన్నెముక లాంటిదని, యువత వల్లే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, పార్టీ పటిష్ట తకు తమ వంతు సహాయ సహకారాలు అందించి రాబోయే రోజుల్లో టిడిపి అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. యువగళం పేరుతో నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర త్వరలో కావలి నియోజకవర్గానికి చేరుకోబోతుందని, అందులో భాగంగా ఈ యువత కమిటీ కీలక బాధ్యతలు వహించి దిగ్విజయం చేయబోతుందని తెలిపారు.

అంకమ్మ ఆలయంలో ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండ లం లోని చుండి పంచాయతీ లోని కాకర్లపాలెం గ్రామం లో, బైటఅంకమ్మ తల్లి గుడి దగ్గర జరిగిన మీనుగ వారి మొక్కుబడి కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు ఆదివారం పాల్గొ ని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నర సింహం , కాకుమాని హర్ష, గ్రామ పార్టీ అధ్యక్షులు చొప్పర రాఘవులు, మీనుగ అంకయ్య, మీనుగ వెంకట్రావు, నల్లబోతుల అంకయ్య, ముతకని రామాంజయ్య, నల్లబోతుల నరసింహం, బోడా నరసింహం, చెరుపుపల్లి శ్రీను, లక్ష్మీదేవి, చెరుపుపల్లి సాంబయ్య, ప్రభాకర్, చొప్పర చిన్న బ్రహ్మయ్య ముతకని రమణయ్య, చిన్న వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, గువ్వల నరసింహారావు, చెరుపుపల్లి మల్లికార్జున, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్, కమిషనర్‌కు వేద ఆశీర్వచనం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా మేజిస్ట్రేట్ , కలెక్టర్ ఎం హరి నారాయణన్ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదివారం సాయంత్రం శ్రీవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు అతిథులను స్వాగతించి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ అర్చకులు దాతలకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం అతిథులను శ్రీవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విద్యార్థులకు చిత్రలేఖనం, ఆటల పోటీలు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు లోని గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిక్షణలో భాగంగా 28 వ రోజైన ఆదివారం చిత్రలేఖనం, క్విజ్ అటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. గ్రంథాలయాల వల్ల ప్రపంచం లోని అన్ని విషయాలను, స్వాతంత్ర్య సమర యోధులు, చరిత్రలను గురించి, అన్ని విషయాలు గ్రంథాలయాల వల్ల తెలుసు కోవచ్చునని గ్రంథాలయ ఇన్‌చార్జ్ అధికారి ధనమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు వేంకటేశ్వర్లు, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

రాత్రి వేళ విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పత్రాలు లేని వాహనాలు లో తిరగడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అనవసరంగా రోడ్ల మీద ఆకతాయిగా తిరిగే వారిపై చట్ట రీత్యా చర్యలు, తొలిసారి అయితే హెచ్చరికలు చేస్తున్న సీఐ వెంకట నారాయణ డైకాస్ రోడ్ సెంటర్ , వేదాయ పాలెం, బీవీ నగర్ సర్కిల్, అయ్యప్ప గుడి సెంటర్, వనం తోపు సెంటర్ తదితర ప్రాంతాల్లో రాత్రి పూట గస్తీ విధుల్లో ఉన్న 5వ నగర పోలీసు స్టేషన్ సీఐ వెంకట నారాయణ తన సర్కిల్ పరిధిలో విస్తృతంగా రోడ్లమీద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, తమ ప్రాంతా ల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు తున్నట్లు తెలిసినా వెంటనే డయల్ 100 కి కాల్ చేయడం కానీ దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చి నేర నియంత్రణలో భాగంగా కావాలని ప్రజలు వేసవి సెలవుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లే ముందు వారి పరిధిలోని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లాలని తాను నియంత్రణలో భాగం కావాలనీ సీఐ వెంకట నారాయణ ప్రజలకు సూచించారు.

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం రూ.14,62,397

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండ లం లోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను దర్శించు కునేందుకు రాష్ట్రం నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ మొక్కులు తీర్చుకొన్నారు. దేవస్థానం అధికారులు భక్తులకు ఎలాంటి ఇ బ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఈ రోజు భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానంకు రూ. 14,62,397 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 10,950 రూపాయలు, కుంకుమార్చన ద్వారా రూ.29,880, తలనీలాలద్వారా రూ.99,750 , వాహన పూజలద్వారా రూ.5,820, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.5,12,700, స్థల పురాణం ద్వారా రూ.460, రూము అద్దెలు ద్వారా రూ.28,750, కవర్లు ద్వారా రూ.9,600 ఆదాయం లభించింది. లడ్డూ ప్రసాదం ద్వారా రూ.2,01,695, అన్న ప్రసాదాల ద్వారా రూ.5,48,192, వివాహాల ద్వారా రూ.14,000, ఇతర విరాళాలు, 600 మొత్తం 14,62,397 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - కావలి : ఏపీ అభివృద్ధి పథంలో నడిపేలా టిడిపి మేనిఫెస్టోను రూపొందించారంటూ కావలి టిడిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర పాల్గొన్నారు. ముందుగా టిడిపి రైతు సంఘ నాయకులు, తెలుగు మహిళా నాయకురాళ్లు, తెలుగు యువత సభ్యులు కలసి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడుతో కలిసి వక్తలు మాట్లాడుతూ మహానాడు వేదికగా టిడిపి ప్రభుత్వం వచ్చాక సంక్షేమం పరంగా చేయబోతున్న పథకాలను చంద్రబాబు నాయుడు వెల్లడించారని, 18 ఏళ్ల నుండి 59 ఏళ్ల వరకు ఉన్న మహిళలకు కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి నెలకు 1500 చొప్పున ఇస్తామని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇంట్లో ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అన్యాయం చేశారని, టిడిపి ప్రభుత్వం వచ్చాక కుటుంబంలో ఎంతమంది బిడ్డలు చదువుకుంటే అంతమందికి ఏడాదికి రూ.15వేల చొప్పున ఇస్తామని ప్రకటించారన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది ప్రయోజకులు కావాలని, విద్య అభ్యసించాలని, టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎటువంటి ఆంక్షలు లేకుండా తల్లికి వందనం అందిస్తామని తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అందజేయబోతున్నామని, దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వబోతున్నామని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. యువగళం నిధి కింద నిరుద్యోగులకు నెలకు రూ.3000 అందజేయబోతున్నామని తెలిపారు. అన్నదాత పథకం కింద రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నామని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రూ.13500 మాత్రమే ఇస్తున్నారని టిడిపి ప్రభుత్వం వచ్చాక 20,000 ఇస్తామని ప్రకటించారని అన్నారు. ఈ పథకాలన్నీ అమలు చేయడం అంత సులభం ఏమీ కాదని రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని అయితే చంద్రబాబు నాయుడు ఆయన అనుభవంతో సంపద సృష్టించి వీటిని అమలు పరుస్తారని అన్నారు. భవిష్యత్తులో మహిళల రక్షణ కోసం లా అండ్ ఆర్డర్ కోసం పాలసీని తీసు కొస్తామని, పూర్తిస్థాయి మేనిఫెస్టోలో వాటిని పొందుపరుస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరు బిడ్డల ఆంక్షలు ఎత్తివేయబోతున్నారని తెలిపారు. నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని, శిలా శాసనాలు, శిలాఫలకాలు రాసి హామీలు ఇస్తున్నారని, భవిష్యత్తులో మేము ఇచ్చిన హామీలు మాకు ఎవరూ గుర్తు చేయాల్సిన అవసరం లేదని, శిలా ఫలకాల ద్వారా మేమే వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాళు , టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గిరిజనులకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర - కావలి : హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి పట్టణ బుడంగుంట గిరిజన కాలనీ లోని నిరుపేదలకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ ఘనీ బాషా మాట్లాడుతూ దాసరి ప్రసన్న, దాసరి కోమలి కుమారుడు రిత్విక్ పుట్టినరోజు సందర్భంగా, 26వార్డు వైసీపీ ఇంచార్జి వేమిరెడ్డి విజయకుమార్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జాగర్ల పుడి సాయి శివ, సయ్యద్ హాఫిజ్ అలీ, కాగొల్లు రామదుర్గ పాల్గొని సేవలు అందించారు.

వికాస్ ఆరోగ్య దీపిక మందుల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వికాస్ ప్రజా హిత సేవాసమితి ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన "వికాస్ ఆరోగ్య దీపిక" పథకం కింద ఉచితంగా పేదలకు మం దులు పంపిణీ చేసే కార్యక్రమం ఈ రోజు బాలాజీ నగర్ లోని వికాస్ ప్రజాహిత సేవాసమితి కార్యాలయం(వికాస్ హై స్కూల్)లో జరిగింది. 17 వ విడతగా జరిగిన ఈ కార్యక్రమంలో " వికాస్ ఆరోగ్య దీపిక" కు చేయూత నందించిన దాత రాష్ట్ర శాసనసభ్యులు పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ పేరు మీదుగా వికాస్ ప్రజాహిత సేవాసమితి వ్యవస్థాపకులు కర్తం ప్రతాప్ రెడ్డిపేదలకు ఉచితంగా మందుల అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కర్తం మాట్లాడుతూ ప్రతి నెల 50 వేల రూపాయల విలువ చేసే మందులను పేదలకు ఈ పథకం కింద అంది స్తున్నామని, పేదల ఆరోగ్యం కోసం గత సంవత్సరం(12ఫిబ్రవరి,2022) శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గారిచే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఈ మంచి కార్యక్రమానికి ఎమ్మెల్యే నాలుగు నెలల మందులు ఉచితంగా అందించడానికి రెండు లక్షల రూపాయలు విరాళం అందించారని తెలియజేస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు.

నీటి దాత కోసం సచివాలయం నిరీక్షణ

విశాలాంధ్ర -వరికుంటపాడు: వరికుంట పాడు మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామ సచివాలయంలో నీటి సౌకర్యం లేక వివిధ పనుల మీద కార్యాలయానికి వస్తున్న స్థానిక ప్రజలు ముఖ్యంగా మహిళలు వృద్ధులు అనుకోని సందర్భంలో వాష్ రూమ్ కి వెళ్లాలను కున్నప్పుడు నీటి సౌకర్యం లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా సచివాలయం లోని విధులు నిర్వహిస్తున్న నలుగురు మహిళలు అందు లో ఒకరు బాలింత ముగ్గురు పురుషులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామ ప్రజల కోసం కృషి చేస్తున్న సిబ్బంది కూడా కొన్ని సందర్భాల్లో వాష్ రూమ్ కి వెళ్లాలంటే నీటి సౌకర్యం లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ అధికా రులు కనీస అవసరాలను కూడా గుర్తించకపోవడం విచారకరమని సచి వాలయ పరిధిలోని గ్రామ స్తులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సచివా లయం లో నీటి వసతిని కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించని పక్షంలో సచివాలయ పరిధిలోని గ్రామ ప్రజలు ఎవరైనా ముందుకొచ్చి నీటి సౌకర్యం కల్పిస్తే ప్రజలకు మేలు చేసిన వారవుతారని వారన్నారు.

ఎమ్మెల్యేను సత్కరించిన నాని బాబు

విశాలాంధ్ర -కావలి : స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని ఆయన వీరాభిమాని ఉల్లి గడ్డల నాని బాబు ఘనంగా సన్మానించారు. 58వ ఏట నుంచి 59వ జన్మదినం లోకి అడుగు పెట్టిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే వీరాభిమాని నాని బాబు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే నివాసంలో కలిసి శాలువాలు, బొకేలు, పూల మాలలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నానిబాబు మాట్లాడుతూ కావలి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం గాని, పేద ప్రజలపై దృష్టి సారించి తక్షణమే ప్రజల అవసరాలు తెలుసుకుని, ప్రజా అవసరాలు తీర్చడంలో కావలి ఎమ్మెల్యే ముందంజలో ఉన్నారని అన్నారు. అంతే కాకుండా రాబోయే 2024 ఎన్నికల్లో భారీ మెజారిటీ దిశలో ముందుకు పోయి తొలి దఫాలో మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన పనిచేయాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని నాని బాబు అన్నారు. అభిమానుల కోలా హలాన్ని చూసిన ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నాకోసం, నామీద అభిమానంతో ఇంతటి ఉదయాన్నే నా పుట్టినరోజున నన్ను సన్మానించినందుకు నా అభిమా నులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

ఎన్‌సిసి కేడెట్లకు ఫైరింగ్ శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 10 ఆంధ్ర నావల్ యూనిట్ ఎన్‌సిసి, నెల్లూరు లెఫ్టినెంట్ కమాం డింగ్ ఆఫీసర్ వినయ్ రామ చంద్రన్ సారథ్యం లో కొడవ లూరు మండలం లోని నార్త్ రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వ ర ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సిసి క్యాడెట్ లకు ఏడవ వార్షిక శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో ఆయుధ శిక్షణ, గన్ ఫైరింగ్ కవాతు, జిల్లా అగ్నిమాపక సహాయ అధికారి విడవలూరు జాషువా, ఫైర్మన్లు కె.కమలాకర్, రమేష్ బాబు తదితరులు అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై వివరించారు. కొత్తూరు సమీపంలోని అటవీ ప్రాంతంలో గల పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు కేడెట్లకు ఫైరింగ్ శిక్షణ సెకండ్ ఎన్ సి సి ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు నేతృత్వంలో హవల్దార్ బ్రిజ్ పాల్ సింగ్ ,పెట్టీ ఆఫీసర్ శివ ప్రసాద్ శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమం సెకండ్ ఆఫీసర్ సివినాగరాజు థర్డ్ ఆఫీసర్లు ఎస్. విద్యాసాగర్,కె. మస్తానయ్య, ఎన్‌సిసి స్టాఫ్ సూరజ్ బగేల్, వెంకటేష్ రాథోడ్, నీలేష్, అరుణ్ శర్మ రామన్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -ఉదయగిరి: మండల పరిధిలోని గంగుల వారి చెరువు పల్లి లో కాకర్ల చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం జరి గింది. సంజీవిని ఆరోగ్య రథం ద్వారా గ్రామానికి చెందిన వివిధ రుగ్మతులతో బాధపడుతున్న 115 నందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 78 మందికి కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, టిడిపి నియోజకవర్గ నాయకులు కాకర్ల సురేష్ ను అభినందించారు. ఆయన ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని 8 మండలాల్లో చేపట్టిన కార్యక్రమాలు పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని ప్రజలు అన్నారు . పలువురికి ఆర్థిక సాయం చేసి నేను మీతో ఉన్నానని భరోసా కలిగించిన ఏకైక నాయకుడు కాకర్ల సురేష్ అని ప్రజలు అన్న క్యాంటీన్ తీవ్ర ఎండల దృష్ట్యా మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు, పేదలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆనం వెంకటరమణా రెడ్డిపై దాడి దురదృష్టకరం

- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: 'మేం అధికారంలో ఉన్నప్పుడు విమర్శలను ఛాలెంజ్ గా తీసుకున్నాం.. కానీ మేం ఏనాడు దాడులు చేయలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పరిస్థితి పూర్తిగా తిరగబడింది. అధికార పార్టీ అక్రమాలను ప్రశ్నిస్తున్నందుకు భౌతికదాడులకు దిగడం దారుణం అని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ఈ రోజు నెల్లూరులో టీడీపీ నేత ఆనం వెంకటరమణా రెడ్డి పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. జిల్లా ఎస్పీ ఈ ఘటనపై విచారణ జరిపి దోషులను శిక్షించడం ద్వారా వాక్ స్వేచ్ఛను కాపాడాలని కోరుతున్నాను.

రైతు ప్రయోజనాల కన్నా చేపలు ముఖ్యమా...?

విశాలాంధ్ర -వరికుంటపాడు: మండలంలోని విరువూరు పంచాయతీ పరిధిలో ఉన్న నక్కలగండి రిజర్వాయర్ లోని నీరు చేపలు పట్టుకునేందుకు వీలుగా కొంతమంది రాజకీయ నాయకుల అండతో గేట్లు ఎత్తి నీటిని వదిలివేయడం జరిగింది. రైతుల పంట పొలాల అవసరానికి విడుదల చేయాల్సిన నీటిని చేపలు పట్టుకునేందుకు వీలుగా నీటిని వదలడం దుర్మార్గమైన చర్యని ఆయకట్టు రైతులు అంటున్నారు. ఈ రిజర్వాయర్ నీటి వలన కోడిగుడ్లపాడు, వేంపాడు, రామాపురం, తిమ్మారెడ్డి పల్లె, కొండారెడ్డి పల్లె మొదలగు పలు గ్రామాల రైతులు వరి, మెట్టపైర్లు పండించుకునేందుకు వీలుగా ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో నీటిని విడుదల చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీరు ఇంకిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకొని నీటి వృథా అని అరికట్టాలని ఆయకట్టు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నిడిగుంట పాలెం గ్రామస్థులకు కంటి చూపు సమస్యల నుంచి విముక్తి కల్పించి స్పష్టమైన కంటి చూపు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స వైద్య శిబిరాన్ని గ్రామస్తులందరూ సద్వి నియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం ఉదయం వెంకటాచలం మండ లంలోని నిడిగుంట పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో శంకర్ నేత్రాలయం, చెన్నై, డా. ప్రేమ సాగర్ రెడ్డి కుటుంబ సహాయ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పొర చికిత్స వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జన్మనిచ్చిన మాతృభూమికి సేవ చేసేందుకు పరితపిస్తున్న నిడి గుంట పాలెం వాసి, అమెరికాలో స్థిరపడిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రేమ్ సాగర్ రెడ్డి కుటుం బం పేదలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని, ఆయన ఇక్కడ జన్మించడం ఈ గ్రామస్తుల అదృష్టమని మంత్రి కొనియాడారు. అత్యాధునిక టెక్నాలజీతో ఎటువంటి కుట్లు, ఇంజక్షన్లు వేయ కుండా, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పూర్తి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిడిగుంట పాలెంలోనే చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. నిడిగుంట పాలెంతో పాటు సమీప గ్రామాల ప్రజలందరూ వారం రోజులపాటు జరిగే ఈ వైద్య శిబిరంలో కంటి సమస్యలను పరీక్ష చేయించుకుని, అవసరమైతే శస్త్ర చికిత్సలు చేయిం చుకోవాలన్నారు. ఎంతో ఖర్చుతో కూడిన వైద్యాన్ని ఎక్కడికి వెళ్లకుండా మన గ్రామం లోనే శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో అందించేలా ప్రేమ సాగర్ రెడ్డి కుటుంబ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపు నిచ్చారు. గ్రామంలో ఆర్వో ప్లాంట్లు, డ్రెయిన్లు, సిమెంట్ రోడ్లు, ఎన్నో వైద్య శిబిరాలు ఇలా అనేక రకాలుగా సొంత గ్రామానికి సేవ చేస్తున్న ప్రేమసాగర్ రెడ్డి దాతృత్వం వెలకట్ట లేనిదన్నారు. కంటి సమస్య లను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని సూచిం చారు. అన్ని ప్రభుత్వ ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో కంటి వైద్య పరీక్షలు చేసి, వారం రోజుల్లోపు కంటి అద్దాలను కూడా అందజేస్తున్నట్లు మంత్రి చెప్పా రు. వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమం కింద విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి, సమ స్యను గుర్తించి పరిష్కరించేలా, కంటి అద్దాలు అందించేలా ముఖ్యమంత్రి చర్యలు చేప ట్టారని, ఇప్పటికే 20 శాతం మంది విద్యార్థులకు కంటి లోపాలు గుర్తించి పరిష్క రించామన్నారు. అనంతరం కంటి శస్త్ర చికిత్సల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన రెండు మొబైల్ ఐ సర్జికల్ యూనిట్లను మంత్రి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం ఈనెల 11వ తేదీ వరకు నిడిగుంటపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వ హించ నున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, రవీంద్రారెడ్డి, శంకర్ నేత్రాలయ అడ్మిన్ డాక్టర్ అరుణ్ కుమార్, వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పర్యావరణ పరిరక్షణ ను ప్రజలు తమ వ్యక్తిగత బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందని, అప్పుడే పర్యావరణ పరిరక్షణ సాధ్య మవుతుందని కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి తెలి పారు. నెహ్రూ యువకేంద్ర, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో నెల్లూరు గాంధీ బొమ్మ స్వతంత్ర పార్క్ నుంచి వి.ఆర్.సి. సెంటర్ వరకూ పర్యావరణ దినోత్సవ సంరంభ ర్యాలీ నిర్వహించారు. 1972 నుంచి ఐక్యరాజ్య సమితి బృహత్ కార్యంగా పర్యావరణ దినోత్సవాన్ని ముందుకు తీసుకు పోతోందని, ఈ ఏడాది ప్రధానం గా ప్లాస్టిక్ వాడకం విషయంలో అవగాహన కల్పించే ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. మురళీ మోహన్ మాట్లాడుతూ ఈ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్యక్రమాలు, ఆహార దుబారాను అరికట్టడం, ప్లాస్టిక్ బ్యాగుల నిషేధం, మొక్కలు నాటడం, వ్యర్థంగా పడేసిన వస్తువుల పునర్వి నియోగం వంటి నిర్మాణాత్మక కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లేబర్ కమిషనర్ రాచపాలెం రఘు , గౌతమ బుద్ధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అరవ రాయప్ప, డాక్టరు కొండూరు హరినారాయణ రెడ్డి, అనురాధ, యోగా మాస్టర్ రవీంద్ర, అందె శ్రీనివాసులు, పి.వి.రెడ్డి, లక్ష్మీ నారాయణ, మహేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగార్వమ్మ గ్రామోత్సవం

- ముగిసిన అమ్మవారి ఉత్సవాలు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్‌పేట మండలం రాజవోలు గ్రామంలో నాగార్వమ్మ దేవత 13వ బ్రహ్మోత్సవాలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామా నికి చెందిన కుమ్మరి శెట్టి కులస్తులు అయిన తాళ్లూరి వారు, ఆరుమూరి వారు ఆధ్వర్యంలో అమ్మవారి మూడు రోజుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆల యం నిర్మించిన తరువాత 13వ ఏడాది జేష్ఠ మాసం పౌర్ణమి సందర్భంగా జరిగిన ఈ ఉత్స వాలలో గణపతి పూజ , హోమాలు, సముద్ర స్నానాలు, కుంకుమార్చన, పాల పొంగలి తదితర కార్యక్ర మాలు వేద పండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. సుమారు 17 కుటుంబాలకు చెందిన వారు ఆలయ నిర్వాహ కులుగా ఉన్నారు. ఆంధ్ర ,కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ ప్రాంతాలకు చెందిన వీరి బంధువులు స్నేహితులు పెద్ద ఎత్తున ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అదుపు తప్పిన కారు- పలువురికి గాయాలు

విశాలాంధ్ర -వరికుంట పాడు: మండలం లోని కృష్ణంరాజు పల్లె గ్రామానికి చెందిన కొండూరు రాజేంద్ర కుటుంబ సభ్యులతో కలిసి కారులో నెల్లూరు వెళుతున్న క్రమం లో దుత్తలూరు వద్ద కారు అదుపుతప్పి పక్కనున్న పొలాల్లోకి వెళ్లింది. ఈ ఘట నలో రాజేంద్ర కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి. వారందరినీ హుటాహుటిన పామూరు సిహెచ్సి వైద్యశాలకు 108 ద్వారా తరలించారు.

ప్రతి సోమవారం స్పందన: ఎంపీడీవో

విశాలాంధ్ర-ముత్తుకూరు: కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కార్యా లయంలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వ హిస్తు న్నట్లు ఎంపీడీవో ప్రత్యూష, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10.30 నుండి ఒంటిగంట 30 నిమిషాల వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ తప్పక హాజరు కావాలని కోరారు. అర్జీ దారులు వారి సమస్యలను ఈ స్పందన కార్యక్రమంలో తెలియజేసుకోవచ్చని పరిష్కార మార్గాన్ని కూడా పొందవచ్చు అని తెలిపారు.